


# కెరటం న్యూస్
(సామాన్యుడి ఆయుధం)




Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక :187 | గురువారం 10 జులై 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695

## దారి మళ్లకుండా చూడండి

### కేంద్రమంత్రి నడ్డా ఆదేశాలు



**మూవీ న్యూస్, 09 జూలై (కెరటం న్యూస్):** తెలంగాణకు యూరియా సరఫరాపై కేంద్రమంత్రి జేపీ నడ్డా ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియా సరఫరా చేయాలని చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లో యూరియా దారిమళ్లద్దొని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి మేరకు యూరియా సరఫరాపై అధికారులకు నడ్డా ఆదేశాలు జారీ చేశారు.

## ముగ్గురి ప్రాణం తీసిన కల్తీ కల్లు

- పంజాగుట్ట నిమ్స్ లో 15 మందికి చికిత్స
- ఆరుగురిని అరెస్టు చేసిన ఎక్సైజ్ పోలీసులు





## విద్యార్థులకు కడుపునిండా అన్నం పెట్టలేని సీఎం రేవంత్ రెడ్డి

- విజన్ 2047 చెప్పే ప్రభుత్వానికి విద్యార్థుల భోజనంపై దృష్టి లేదు
- మధ్యాహ్న భోజనంలో గొడ్డుకారం, నీళ్ల సాంబారే! విద్యార్థుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం
- రెండున్నర నెలలుగా భోజన బిల్లులు చెల్లించని ప్రభుత్వం
- గురుకులాల ఖ్యాతిని దిగజార్చిన రేవంత్ రెడ్డి
- మంత్రి లేని విద్యాశాఖ అనాధలా మారింది
- విద్యార్థుల భవిష్యత్తుపై ఆలోచించండి, మధ్యాహ్న భోజన బిల్లులు విడుదల చేయండి: హరీశ్ రావు

**మూవీ న్యూస్, 09 జూలై (కెరటం న్యూస్):** విద్యార్థులకు కడుపునిండా అన్నం పెట్టలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. విజన్ 2047 గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. 20 నెలల పాలనలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం కూడా అందించలేని దుస్థితికి ఈ ప్రభుత్వం చేరుకున్నది అని విమర్శించారు.

### కాంగ్రెస్ హామీలన్నీ మోసమే

#### - మైనారిటీలను మోసగించింది రేవంత్ ప్రభుత్వం

**మూవీ న్యూస్, 09 జూలై (కెరటం న్యూస్):** తెలంగాణ భవన్‌లో నిర్వహించిన గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ మైనారిటీ విభాగం సమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ తెలంగాణ సమాజం మొత్తం జూబ్లీహిల్స్ వైపు చూస్తున్నదని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదని విమర్శించారు. ప్రజలు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కోపంగా ఉన్నారని అన్నారు. ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాన్ని గుర్తుచేయాలని బీఆర్ఎస్ శ్రేణులకు హరీష్ రావు పిలుపునిచ్చారు.

## కేటీఆర్, కవితకే పంచాయితీ ఉంది..

### : మంత్రి వివేక్ వెంకటస్వామి



**మూవీ న్యూస్, 09 జూలై (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ లో కేటీఆర్, కవితకు మధ్యనే పంచాయితీ ఉన్నప్పుడు నియోజవర్గాల్లో పంచాయితీ సహజం అని అన్నారు మంత్రి వివేక్. అందర్నీ కలుపుకుపోయి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. హైదరాబాద్ గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన 'మంత్రితో ముఖాముఖి' కార్యక్రమంలో ప్రజల వినతులు స్వీకరించిన మంత్రి.. సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి కొన్ని లైవ్ లోనే పరిష్కరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన మంత్రి గత బీఆర్ఎస్ పాలనపై విమర్శలు గుప్పించారు.

## బీజేపీ డబుల్ ఇంజిన్ మోడల్ మరోసారి బట్టబయలు : కేటీఆర్



**మూవీ న్యూస్, 09 జూలై (కెరటం న్యూస్):** గుజరాత్‌లో కుప్పకూలిన వంతెన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. గుజరాత్‌లోని మహిసాగర్ నదిపై నిర్మించిన గంభీర వంతెన కూలడంతో.. బీజేపీ డబుల్ ఇంజిన్ మోడల్ మరోసారి బట్టబయలు అయిందని కేటీఆర్ పేర్కొన్నారు.

మోర్బీ వంతెన కూలి 140 మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన విషాదం మరువకముందే, డబుల్ ఇంజన్ బీజేపీ సర్కార్ ఉన్న గుజరాత్‌లో మరో వంతెన నదిలో కూలిపోయింది. గుజరాత్‌లో, డబుల్ ఇంజిన్ ఉన్న బీహార్, మధ్యప్రదేశ్‌లలో వంతెనలు వరుసగా ఎందుకు కూలుతున్నాయి? వీటిపై ఎన్‌డీఎస్‌ఏ లేదా ఇతర భద్రతా సంస్థలు విచారణ జరుపుతాయా? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఇదేనా మీరు గొప్పలు చెప్పుకునే గుజరాత్ 'మోడల్' ప్రజల ప్రాణాలు తీసే నిర్లక్ష్యంపై బీజేపీ సమాధానం చెప్పాలి! అని డిమాండ్ చేశారు. గాయపడ్డ వారు త్వరగా కోలుకోవాలని కేటీఆర్ ఆకాంక్షించారు.

## తెలంగాణలోని 34 మెడికల్ కాలేజీలకు ఎన్ఎంసీ గ్రీన్ సిగ్నల్



**మూవీ న్యూస్, 09 జూలై (కెరటం న్యూస్):** తెలంగాణలోని 34 ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు ఎన్ఎంసీ(నేషనల్ మెడికల్ కమిషన్) గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఒక్క కాలేజీకి కూడా జరిమానా ఎన్ఎంసీ జరిమానా విధించలేదు. 4090 ఎంబీబీఎస్ సీట్లు యథావిధిగా కొనసాగనున్నాయి. ఫాకల్టీ కొరతను అధిగమించేందుకు తీసుకుంటున్న చర్యలను ప్రశంసించించింది ఎన్ఎంసీ.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు ఫోన్ ,ల్యాప్ టాప్ సీజ్




**మూవీ న్యూస్, 09 జూలై (కెరటం న్యూస్):** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో విచారణ ఎదుర్కొంటున్న ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావు ఫోన్, ల్యాప్ టాప్ ను సిట్ సీజ్ చేసింది . వాటిని ఎఫ్ఎస్ఎల్ ల్యాబ్ కు పంపించారు.

2023 నవంబర్ 15 నుంచి 30 వరకు అందిన సర్వీసు ప్రొవైడర్ డేటాలో 618 ఫోన్ నెంబర్లను సిట్ గుర్తించినట్లు తెలుస్తోంది. ప్రభాకర్ రావు.. పలువురు బీఆర్ఎస్ నేతలతో, పోలీసు ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరిపినట్లు అనుమానం వ్యక్తం చేస్తోంది. మరోవైపు ధ్వంసమైన హార్డ్ డిస్కులలో ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించిన డేటా ఉన్నట్లు సమాచారం. ఇక జూలై 14న విచారణకు రావాలని ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావును సిట్ ఆదేశించింది. ఎఫ్ఎస్ఎల్ ఇచ్చే నివేదిక, సాక్షుల స్టేట్ మెంట్ ఆధారంగా మరోసారి ప్రశ్నించనుంది.

## ఇప్పుడేం సమాధానం చెప్తారు?.. బీజేపీ నేతలపై ఎమ్మెల్సీ కవిత ఫైర్



**మూవీ న్యూస్, 09 జూలై (కెరటం న్యూస్):** గుజరాత్‌లో ఘోర ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. వడోదర జిల్లాలోని మహిసాగర్ నది పై ఉన్న గంభీర్ వంతెన కుప్పకూలిపోయింది. దీంతో పలు వాహనాలు నదిలో పడిపోయాయి. ఈ ఘటనలో దాదాపు పదిమంది మృతిచెందారు. తాజాగా ఈ వంతెన కూలిన ఘటనపై బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు.

## మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలి

### ఎన్నో కష్టాలు పడి ఈ స్థాయికి వచ్చా..: మంత్రి సీతక్క

**మూవీ న్యూస్, 09 జూలై (కెరటం న్యూస్):** పురుషాధిక్య సమాజంలో ఎన్నో కష్టాలు పడి ఈ స్థాయికి వచ్చానన్నారు మంత్రి సీతక్క. మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొన్న సీతక్క.. మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలన్నారు. పేదల సంక్షేమం కోసం పాటు పడుతున్నానని చెప్పారు. ప్రజా సంక్షేమం కోసం ఎన్ని కష్టాలు వచ్చినా ఎదుర్కొంటానని చెప్పారు



## తెలంగాణకు కేసీఆర్ మరణశాసనం రాశారు

### : సీఎం రేవంత్ రెడ్డి

- కృష్ణా జలాల దోపిడీకి బీఆర్ఎస్ పాలనే కారణం: ప్రజా భవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- పాలమూరు ప్రాజెక్టు ఆలస్యం వల్ల తెలంగాణ నష్టపోయింది
- కేసీఆర్‌కు రాయలసీమకు నీరు వదిలే హక్కెవరు ఇచ్చారు?
- కృష్ణా విషయంలో కేసీఆర్‌కు 100 కొరడా దెబ్బలు ఇవ్వాల్సిందే: రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు



**మూవీ న్యూస్, 09 జూలై (కెరటం న్యూస్):** హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో కృష్ణా నది జలాలపై ఆంధ్రప్రదేశ్ ద్వారా జరిగిన అక్రమ జల వినియోగంపై తెలంగాణ ప్రభుత్వం బుధవారం పవర్‌పాయింట్ ప్రజంటేషన్ నిర్వహిస్తోంది. ఈ ప్రజంటేషన్ లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలోనే ఏపీ కృష్ణా జలాల్లో నీటి దోపిడీ మొదలైంది. బీఆర్ఎస్ కృష్ణా ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసి ఉంటే నేడు ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదన్నారు. పదేళ్ళలో ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదు. తెలంగాణకు మరణశాసనం రాసింది కేసీఆరే. మరణ శాసనం రాసే హక్కు ఆయనకు ఎవరిచ్చారని రేవంత్ రెడ్డి నిలదీశారు. గతంలో చిన్నారెడ్డి మంచి సూచనలు చేస్తే, ఆయనను అవమానించారు.

## ఆధునికత అభ్యుదయానికి తెలంగాణ కేంద్రం

- రీజనల్ రింగ్ రోడ్డు తెలంగాణ అభివృద్ధికి కీలకం
- హైదరాబాద్‌ను థేమ్స్ తరహాలో అభివృద్ధి చేయనున్న మూసి రివర్ రీవైవల్ ప్రాజెక్ట్
- తెలంగాణలో నైపుణ్య శిక్షణ కేంద్రాలుగా 100 ఐటీఐలు
- పారిశ్రామికవేత్తలు రాష్ట్ర భాగస్వాములుగా: పారిశ్రామిక సదస్సులో డిప్యూటీ సీఎం భరోసా




## మూడు హత్యలు .. ఆరు హత్యాయత్నాలు - ఇదే చంద్రబాబు పాలన .. వైఎస్ జగన్



కెరటం న్యూస్
గురువారం 10 జులై 2025

# ఆధునికత అభ్యుదయానికి తెలంగాణ కేంద్రం

**మూవీ న్యూస్, 09 జూలై (కెరటం న్యూస్):** ఆధునికత అభ్యుదయానికి కేంద్రంగా తెలంగాణ రాష్ట్రం రోజురోజుకు శర వేగంగా అభివృద్ధి చెందుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. హైదరాబాద్ సోమాజిగూడ లోని కాన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో నేడు నిర్వహించిన చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్స్ సదస్సు లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, . ఔటర్ రింగ్ రోడ్డు ఫలితాలను మనం చూసామని అంటూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రీజినల్ రింగ్ రోడ్డును ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుందని వివరించారు. రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణంతో ఫార్మా, ఐటీ కంపెనీలతోపాటు హౌసింగ్, అగ్రికల్చర్, హ్యాండ్లూమ్స్ వంటి అనేక రకాల పారిశ్రామిక క్లస్టర్ల నిర్మాణం జరుగుతుందని వివరించారు.

హైదరాబాద్ కు ప్రపంచం నలుమూలల నుంచి పెట్టుబడులు తరలివస్తున్నాయని తెలిపారు. లండన్ లోనీ థేమ్స్ నది మాదిరిగా హైదరాబాద్ నగరంలో మూసి నదిని పారించేందుకు మూసి పునర్జీవనం ప్రాజెక్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని తెలిపారు. పెట్టుబడులకు హైదరాబాద్ పట్టణం, తెలంగాణ రాష్ట్రం స్వర్గ ధామం లాంటిదని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో నైపుణ్యం ఉన్న కార్మికులు ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తక్కువ ధరకు లభిస్తారని, , చక్కటి వాతావరణం, కాలుష్య రహితం, 24 గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా వంటి అనేక అంశాలు పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయని డిప్యూటీ సీఎం తెలిపారు.

నైపుణ్యం ఉన్న మానవ వనరులను సృష్టించడమే లక్ష్యంగా రాష్ట్రంలోని 100 ఐటిఐ లను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చామని తెలిపారు. ప్రస్తుతం హైదరాబాదులో హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ మూడు సిటీలు ఉన్నాయి త్వరలో ఫ్యూచర్ సిటీ ఫోర్త్ సిటీ గా అందుబాటులోకి రాబోతుందని తెలిపారు. ఫ్యూచర్ సిటీలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రపంచవ్యాప్తంగా పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతున్నారని తెలిపారు.

రాష్ట్ర అభివృద్ధిలో పారిశ్రామికవేత్తలు కీలకం రాష్ట్ర అభివృద్ధికి, ఉపాధి కల్పన, సంపద సృష్టికి పారిశ్రామికవేత్తల సలహాలు సూచనలు స్వీకరించి అమలు చేసేందుకు రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని డిప్యూటీ సీఎం పారిశ్రామికవేత్తలకు భరోసా ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికవేత్తలను తమ కుటుంబ సభ్యులుగా పరిగణిస్తుందన్నారు. కలిసి సాగుదాం రాష్ట్రంలో మార్పుకు శ్రీకారం చూడదామని తెలిపారు.

పారిశ్రామికవేత్తలు సిఎస్ ఆర్ నిధులను పాఠశాలలు, నాలెడ్జ్ సెంటర్ల కోసమే కాకుండా రైతులు, మహిళల ప్రగతి కోసం కూడా ఖర్చు చేయాలని డి భట్టి విక్రమార్క సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐఐ నిర్వాహకులు శేఖర్ రెడ్డి, శివ ప్రసాద్ రెడ్డి, బి.వి.ఆర్ మోహన్ రెడ్డి, ఎంవి నరసింహం, గౌతమ్ రెడ్డి, సమీయుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలి

## : మంత్రి సీతక్క



పురుషాధిక్య సమాజంలో ఎన్నో కష్టాలు పడి ఈ స్థాయికి వచ్చానన్నారు మంత్రి సీతక్క. మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొన్న సీతక్క.. మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలన్నారు. పేదల సంక్షేమం కోసం పాటు పడుతున్నానని చెప్పారు. ప్రజా సంక్షేమం కోసం ఎన్ని కష్టాలు వచ్చినా ఎదుర్కొంటానని చెప్పారు. ప్రజలు గుర్తించిన వారే నిజమైన నాయకులన్నారు సీతక్క. నాయకులకు ఆత్మపరిశీలన అవసరమని సూచించారు. అవకాశాలు రాని నాయకులు అసంతృప్తి చెందవద్దని చెప్పారు. ఒక్కోసారి ఒక్కొక్కరికి అవకాశాలు వస్తాయని.. కష్టపడిన వారికే అవకాశాలు వస్తాయన్నారు. పార్టీ కోసం పాటు పడిన వారికే పెద్దపీట వేస్తామన్నారు.

ఏజెన్సీలో ఇల్లు లేని వారందరికీ గృహాలు మంజూరు చేశానని చెప్పారు సీతక్క. అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతి పక్షాలు కుట్రపన్నుతున్నాయన్నారు. బీఆర్ఎస్ కుట్రలను తిప్పికొట్టాలన్నారు. పార్టీ ప్రతిష్టకు పాటు పడి.. గ్రామ గ్రామాన పటిష్టం చేయాలని సూచించారు. పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజలు, పార్టీ, కార్యకర్తలే బలమే తన బలమన్నారు. ప్రజల మన్నలను పొందిన వారే ఉన్నత స్థాయి నేతలుగా ఎదుగుతారని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకునేందుకు పార్టీ. కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు సీతక్క. అంతకు ముందు ములుగు జిల్లా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో సీతక్క తన బర్త్ డే వేడుకలు జరుపుకున్నారు.పిల్లలతో కలిసి కేక్ కట్ చేశారు. అక్కడి పిల్లలతో కలిసి కాసేపు గడిపారు.

# కేటీఆర్, కవితకే పంచాయితీ ఉంది..

## : మంత్రి వివేక్ వెంకటస్వామి



**మూవీ న్యూస్, 09 జూలై (కెరటం న్యూస్):** గత 10 ఏండ్లు మంత్రులతో ప్రజలు మాట్లాడే అవకాశం లేదని అన్నారు మంత్రి వివేక్. కానీ తమ ప్రభుత్వంలో ర్జాగా మంత్రులను కలిసే అవకాశం ఉందని చెప్పారు. బీఆరెస్ హాయాంలో పోలీసుల పహారా ఉండేదని.. కానీ తమ ప్రభుత్వంలో ఇప్పటి వరకు ఎవ్వరిపైనా కేసులు కూడా పెట్టలేదని గుర్తు చేశారు. గత బీఆరెస్ ధర్నా చౌక్ ఎత్తివేసిందని కానీ తమ ప్రభుత్వం ధర్నాలకు అవకాశం ఇచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య పాలన అందిస్తుందని అన్నారు.

పాశమైలారం ఘటన జరిగిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి వెల్లారని.. కానీ గతంలో కొండ గట్టు ఘటన జరిగితే కేసీఆర్ పోయిన పాపాన పోలేదని విమర్శించారు. పాశమైలారం ఘటన వద్దకు సీఎం వెళ్లినా కూడాసీఎం వెళ్ళలేదని కేటీఆర్ ట్వీట్ చేయడంపై మంత్రి మండిపడ్డారు.

పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ ఇన్షియేటివ్ తో మంత్రులతో ముఖాముఖీ ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా చెప్పారు. ప్రజాసమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకే మంత్రితో ముఖాముఖి కార్యక్రమం అని తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు జనంలో ఉండాలని సీఎం ఆదేశించారని చెప్పారు.

నియోజకవర్గంలో ఎమ్మెల్యేలే సుప్రీం అని అన్నారు మంత్రి వివేక్. ఇన్నాళ్లుగా పార్టీని నమ్ముకుని ఉన్నవాళ్లకు ప్రాధాన్యత ఇవ్వాలని ఇంఛార్జి మీనాక్షి నటరాజన్ స్పష్టత ఇచ్చారని తెలిపారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో జాయిన్ అయ్యి పార్టీ కోసం పనిచేసిన వారికి కూడా కొంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారని అన్నారు. పీసీసీ పదవులు.. పార్టీ పదవుల గురించి పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పరిశీలిస్తున్నరని తెలిపారు. పాత, కొత్త విబేధాలు లేవనీ.. అందరినీ కలుపుకుని ముందుకు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు.

గురువారం రోజు కేబినెట్ లో యాక్షన్ టేకెన్ రిపోర్ట్ గురించే చర్చ ఉంటుందని తెలిపారు మంత్రి వివేక్. గత కేబినెట్ లో తీసుకున్న నిర్ణయాలు అమలు అవుతున్నాయో లేదో డిస్కషన్ ఉంటుందని అన్నారు. గిగ్ వర్కర్ల చట్టం గురించి ప్రిపరేషన్స్ నడుస్తున్నాయని.. గిగ్ వర్కర్స్ హక్కుల కోసం చర్యలు తీసుకుంటామని.. సీఎం సలహా మేరకు అసెంబ్లీలో పెట్టే అవకాశం ఉందని తెలిపారు.

సిగాచి .. 43 మంది చనిపోయిన ఘటనలో ఎంక్వైరీ చేయాల్సి ఉందని తెలిపారు. డిసెంబర్ లో ఇన్ స్పెక్టర్ రిపోర్టు ఇచ్చారు.. అందులో అన్నీ మెన్షన్ చేశారని చెప్పారు. కంపెనీ సూచనలు పాటించి ఉంటే ఇంత పెద్ద ప్రమాదం జరిగి ఉండేది కాదని తెలిపారు. మేనేజ్మెంట్స్, ఫెడరేషన్స్ తో25 న మీటింగ్ ఉందని.. భవిష్యత్తులో ప్రమాదం జరగకుండా ఉండేందుకు ఏం చేయాలో అక్కడ నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

# కాంగ్రెస్ హామీలన్నీ మోసమే - మైనారిటీలను మోసగించింది రేవంత్ ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

కేసీఆర్ ఉన్నప్పుడు మైనార్టీలు సంతోషంగా ఉన్నారు. షాదీ ముబారక్, కేసీఆర్ కిట్, మైనార్టీ విద్యాసంస్థలు, అందరికీ ఇంగ్లీష్ మీడియం విద్య అందించారు. అంతేకాదు దేశంలో మొదటిసారి ఇమాం, మౌజన్లకు గౌరవ వేతనమిచ్చారు. రంజాన్ తోఫా ఇచ్చి ముస్లిం సోదరుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టారు. కాంగ్రెస్ ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చింది. మైనార్టీ సబ్ ప్లాన్ ఇస్తాం. నాలుగు వేల కోట్లు మైనార్టీలకు బడ్జెట్ కేటాయిస్తాం. ఇమామ్, మౌజన్లకు రూ. 5,000 నుండి రూ.12 వేలకు పెంచుతామన్నారు. ఓవర్సీస్ స్కాలర్షిప్ కేసిఆర్ రూ. 20 లక్షలు ఇస్తే మేము రూ. 25 లక్షలు ఇస్తామని అబద్ధపు హామీలు ఇచ్చారని తీవ్రంగా మండిపడ్డారు. ఇందులో ఒక్క హామీ కూడా అమలు చేయలేదని అన్నారు.

రేవంత్ రెడ్డిని తెలంగాణ సమాజం నమ్మే పరిస్థితి లేదని సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను తీసుకువచ్చి వారితో మాట ఇప్పించాడు. ఎన్నికల తర్వాత సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పత్తా లేరు. ఒక లక్ష 12 వేల మంది పేద మైనార్టీ ఆడబిడ్డలకు షాదీ ముబారక్ కేసీఆర్ అందించారు. కాంగ్రెస్ తులం బంగారం ఇస్తామని మోసం చేసి షాదీ ముబారక్ కూడా ఇవ్వడం లేదు. మైనార్టీల సంక్షేమం కోసం కేసీఆర్ కృషి చేసినంత దేశంలో మరి ఏ నాయకుడు చేయలేదు. అంతేగాకుండా.. రెండోసారి మంత్రివర్గ విస్తరణ జరిగినా మైనార్టీలకు అవకాశం ఇవ్వలేదని గుర్తుచేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసేటప్పుడే మహమూద్ అలీ మంత్రిగా ప్రమాణం చేశారని అన్నారు.

జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ లో కాంగ్రెస్ డిపాజిట్లు కోల్పోయేలా బుద్ధి చెప్పాలి. హైడ్రా, మూసీ పేర్లతో ముస్లిం సోదరుల ఇళ్లను కూల్చింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. కూల్చిన ఇండ్లకు కనీసం నష్టపరిహారం కూడా చెల్లించలేదు. రేవంత్ రెడ్డి కొత్తగా ఇళ్లను ఇవ్వలేదు కానీ ఉన్న ఇళ్లను కూలగొట్టాడు. అందరం కలిసి పనిచేసి జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ ఘనవిజయం సాధించడానికి కృషి చేయాలని కోరుతున్నాను అని హరీష్ రావు విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులకు కడుపునిండా అన్నం పెట్టలేని సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

మూడు నెలలుగా భోజన బిల్లులు చెల్లించకపోవడం వల్ల, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందక పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గొడ్డుకారం, నీళ్ల సాంబారే భావి భారత పౌరులకు భోజనం అయింది. మెనూ ప్రకారం పోషకాలతో కూడిన భోజనం అందించవలసి ఉన్నప్పటికీ ప్రభుత్వ అలసత్వం వల్ల ఎక్కడా అమలు కావడం లేదు. తనిఖీలు చేయవలసిన అధికారులు చోద్యం చూస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే దుస్థితి ఉన్నప్పటికీ పట్టించుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తానని కోతలు కోసే రేవంత్ రెడ్డీ.. కనీసం విద్యార్థులకు ఒకపూట అన్నం పెట్టే పరిస్థితిలో కూడా లేవా? అని ప్రశ్నించారు. ఇంటిగ్రేటెడ్ స్కూలు, స్కిల్ యూనివర్సిటీ అని మాటలు కోటలు దాటుతాయి కానీ చేతలు మాత్రం గడప కూడా దాటని పరిస్థితి. నీ నిర్లక్ష్యంతో ఒకవైపు గురుకులాల ఖ్యాతిని దిగజార్చావు.. మరోవైపు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకాన్ని పోగొడుతున్నావు. విద్యాశాఖ నిర్వహించడానికి కాంగ్రెస్ పార్టీలో సమర్థవంతమైన మంత్రి లేడా. ఇంకెన్నాళ్లు మంత్రి లేని అనాథగా విద్యాశాఖ ఉండాలి? ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ డ్రాప్ అవుట్స్ తగ్గించేందుకు ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకానికి తూట్లు పొడిచి మళ్ళీ విద్యార్థులను చదువుకు దూరం చేసే ప్రయత్నం చేస్తున్నావా రేవంత్ రెడ్డి. ఢిల్లీ ట్రిప్పులు, రాజకీయ కక్ష సాధింపు చర్యలు, పొలిటికల్ డైవర్షన్లు బందు పెట్టి విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచించండి. విద్యాశాఖపై సమీక్ష చేయండి. మధ్యాహ్న భోజన బిల్లులను వెంటనే విడుదల చేయండి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# తెలంగాణలోని 34 మెడికల్ కాలేజీలకు ఎన్ఎంసీ గ్రీన్ సిగ్నల్

మొదటి పేజీ తరువాయి

ఫాకల్టీ కొరతను అధిగమించేందుకు టీచింగ్ ఫాకల్టీకి పెద్ద సంఖ్యలో ప్రమోషన్లు ఇచ్చింది ప్రభుత్వం. 44 మంది సీనియర్ ప్రొఫెసర్లకు, అడిషనల్ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లుగా ప్రమోషన్లు కల్పించింది. వారందరికీ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రిన్సిపాల్స్‌గా, టీచింగ్ హాస్పిటళ్లకు సూపరింటెండెంట్లుగా నియమించింది.. అసోసియేట్ ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న 278 మందికి, ప్రొఫెసర్లుగా పదోన్నతులు కల్పించింది. ఈ ప్రమోషన్లతో అన్ని కాలేజీల్లో ప్రొఫెసర్ల కొరత, డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీల సమస్య తీరనుంది. అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న సుమారు 231 మంది అసోసియేట్ ప్రొఫెసర్లుగా ప్రమోషన్లు ఇచ్చేందుకు ఆరోగ్యశాఖ చర్యలు ప్రారంభించింది.

అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్, అడిషనల్ డీఎంఈ వంటి పోస్టులను నేరుగా రిక్రూట్ చేసుకునే అవకాశం లేకపోవడంతో, ప్రమోషన్ల ద్వారా ఈ పోస్టులను భర్తీ చేస్తుంది. 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను నేరుగా భర్తీ చేసేందుకు మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఇటీవలే నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇవిగాక సుమారు మరో 714 పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. ఈ అంశాలన్నీ మెడికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులు ఎన్ఎంసీకి వివరించారు. దీంతో ఎన్ఎంసీ సంతృప్తి వ్యక్తం చేసింది.

కొన్ని టీచింగ్ హాస్పిటళ్లలో బెడ్ల సంఖ్య తక్కువగా ఉందని ఎన్ఎంసీ లేవనెత్తింది. ఈ నేపథ్యంలో 21 టీచింగ్ హాస్పిటల్స్‌లో కలిపి సుమారు 6 వేలకుపైగా బెడ్లను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ప్రతి కాలేజీ పర్యవేక్షణకు మెడికల్ కాలేజీ మానిటరింగ్ కమిటీ(ఎంసీఎంసీ)లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీలు అన్ని కాలేజీల్లో పర్యటించి, కాలేజీల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నాయి.

రాష్ట్రంలో 2022 నుంచి 2024 మధ్యలో ఒకేసారి 25 కాలేజీలు ఏర్పాటైన తీరును ఎన్ఎంసీకి అధికారులు వివరించారు. అన్ని కాలేజీలు, వాటి అనుబంధ టీచింగ్ హాస్పిటళ్లకు భవనాలను నిర్మిస్తున్న విషయాన్ని ఎన్ఎంసీ తెలియజేశారు. భవన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన ఎన్ఎంసీ, అన్ని పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసుకుని.. విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించింది. 4 నెలల్లో పూర్తిస్థాయిలో అన్ని సమస్యలను పరిష్కరించుకోవాలని ఎన్ఎంసీ సూచించింది. ఈ మేరకు అన్ని కాలేజీలకూ పర్మిషన్లను యథావిధిగా కొనసాగిస్తున్నట్టు స్పష్టం చేసింది.

మరోవైపు ఎంబీబీఎస్ కౌన్సిలింగ్ ప్రక్రియను ప్రారంభించేందుకు కాళోజి హెల్త్ యూనివర్సిటీ సిద్ధమవుతోంది. త్వరలోనే నీట్ స్టేట్ ర్యాంకులను విడుదల చేయనున్నారు. ఆ తర్వాత మెడికల్ కౌన్సిలింగ్ కమిటీ షెడ్యూల్ ప్రకారం కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభించనున్నారు.

# తెలంగాణకు కేసీఆర్ మరణశాసనం రాశారు

## : సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

అహంకారపూరిత నిర్ణయంతో కృష్ణా జలాల్లో నేడు రాష్ట్రానికి అన్యాయం జరుగుతోందని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల అంచనాలు భారీగా పెంచి కూడా పూర్తి చేయలేదని అన్నారు. కృష్ణా నీటిని రాయసీమకు వదిలేసే హక్కు కేసీఆర్ కు ఎవరిచ్చారని, ఆయన రాయలసీమకు పాలేగాడిగా మారారా అని అడుగుదామంటే అసెంబ్లీలో అడుగు పెట్టడం లేదన్నారు. నన్ను ప్రెస్ కలాన్ కు రమ్మని ఒకాయన సవాల్ విసిరాడని, పేరు ఎత్తి మాట్లాడే స్థాయి కూడా అతనికి లేదని మండిపడ్డారు. క్లబ్బులకు పబ్బులకు మేము ముందు నుంచి దూరం అని, కావాలంటే ఎర్రవల్లి ఫాంహౌసుకు వస్తామని అన్నారు.

మా పాలనలో రాష్ట్రానికి నష్టం జరిగినట్టు అబద్దాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో జరగాల్సిన నష్టం జరిగిపోయిందని తెలిపారు. చనిపోయిన పార్టీని బతికించుకోడానికి ఇప్పుడు నీళ్ళ సెంటిమెంట్ రేపుతున్నారని ఫైర్ అయ్యారు. కృష్ణా విషయంలో కేసీఆర్, ఆ పార్టీ చేసిన ద్రోహానికి 100 కొరడా దెబ్బలు కొట్టాలని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# ముగ్గురి ప్రాణం తీసిన కల్తీ కల్లు

**మూవీ న్యూస్, 09 జూలై (కెరటం న్యూస్):** కూకట్ పల్లిలో కల్తీ కల్లు తాగిన ఘటనలో మృతుల సంఖ్య 3కి చేరింది. గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇద్దరు, ఇంట్లోనే ఉన్న మరో వ్యక్తి చనిపోయాడు. మృతులను సీతా రామ్ (47), బొజ్జయ్య (55), నారాయణమ్మ (65)గా పోలీసులు గుర్తించారు. వీరింతా హెచ్‌ఎంటీ హిల్స్ సాయిచరణ్ కాలనీకి చెందిన వారిగా నిర్ధారించారు. కల్లు కాంపౌండ్ లో కల్తీ కల్లు తాగి నిన్న 19 మంది అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. ఇందులో 15 మంది ( శ్రీశైలం, యాదగిరి, కాలేశ్వరరావు,మాధవి, కోటేశ్వరరావు, పెంటేష్, పోచమ్మ,లక్ష్మి, మౌనిక, దేవదాస్, రాములు, గోవిందమ్మ, మనప్ప, నరసింహ, యెబు) పంజాగుట్ట నిమ్స్ చికిత్స పొందుతున్నారు. బాధితులను ఎక్సైజ్శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పరామర్శించారు. ఘటనకు కారణమైన కల్లు కాంపౌండ్ను సీజ్ చేసినట్టు తెలిపారు. ఇలాంటివి రిపీట్ కాకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కాగా.. ఈ ఘటనకు సంబంధించి ఆరుగురిని ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు.

# 'దారి మళ్లకుండా చూడండి'..

## కేంద్రమంత్రి నడ్డా ఆదేశాలు

మొదటి పేజీ తరువాయి

కాగా, ఇటీవల రెండ్రోజుల పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో పర్యటించారు. వరుసగా కేంద్రమంత్రులతో భేటీ అయ్యారు. రాష్ట్రానికి యూరియా కోటా పెంచాలని ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డాకు విజ్ఞప్తి చేశారు. కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్‌ను కలిసి జహీరాబాద్ పారిశ్రామిక స్మార్ట్ సిటీ, వరంగల్ విమానాశ్రయానికి ఆర్థిక సాయం, హైదరాబాద్-విజయవాడల మధ్య నూతన పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, హైదరాబాద్-బెంగళూరు మధ్య తలపెట్టిన పారిశ్రామిక కారిడార్‌ను ఏరో-డిఫెన్స్ కారిడార్‌గా అభివృద్ధి చేయడంపై చర్చించారు. రాష్ట్రంలో ఎరువుల కొరత కారణంగా రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో ఆ సమస్య గురించి జేపీ నడ్డాకు ముఖ్యమంత్రి వివరించారు. సీఎం రేవంత్ విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకున్న నడ్డా బుధవారం అధికారులకు ఆదేశాలిచ్చారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు ఫోన్ ,ల్యాప్ టాప్ సీజ్

మొదటి పేజీ తరువాయి

2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు నవంబర్ 15 నుంచి నవంబర్ 30 వరకు మొత్తం 618 మంది పొలిటీషియన్ల ఫోన్లను ట్యాప్ చేసినట్లు సిట్ దర్యాప్తులో వెల్లడైంది. అలాగే, అందరితో కలిపి మొత్తం 4,200 మంది ఫోన్లను ట్యాప్? చేసినట్లు సిట్ గుర్తించింది. అసెంబ్లీ ఎన్నికలకు విఘాతం కలిగించే కుట్ర చేస్తున్నారని, మావోయిస్టు సానుభూతిపరుల నెపంతో ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు టీం అదే ఏడాది నవంబర్‌లో సర్వీస్ ప్రొవైడర్లకు లిస్ట్ పంపింది.

ఈ లిస్ట్ ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత డిసెంబర్ మొదటి వారంలో ఎస్ఐబీకి చేరింది. ఆయా నంబర్లు ట్యాపింగ్ లో ఉన్నట్లు సంబంధిత టెలికాం కంపెనీలు ఎస్ఐబీకి లిస్ట్ పంపించాయి. అప్పటికే బీఆర్ఎస్ ఓడిపోయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. సర్వీస్ ప్రొవైడర్లు అందించిన లిస్ట్ లో ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ సహా కాంగ్రెస్‌లో కీలక నేతలు, బీజేపీ నేతలు, ఎంపీలు ఈటల రాజేందర్?, ధర్మపురి అరవింద్, రఘునందన్ రావు , వైఎస్ షర్మిల, కాంగ్రెస్, బీజేపీ సహా అన్ని ప్రతిపక్ష పార్టీల నేతలు, ముఖ్య అనుచరులకు నంబర్లను సిట్ గుర్తించింది. ఆయా నంబర్లకు ఫోన్లు చేసి సాక్షుల స్టేట్‌మెట్లు రికార్డు చేస్తున్నది.

# మూడు హత్యలు .. ఆరు హత్యాయత్నాలు

## - ఇదే చంద్రబాబు పాలన ..

## వైఎస్ జగన్



**మూవీ న్యూస్, 09 జూలై (కెరటం న్యూస్):** మూడు హత్యలు , ఆరు హత్యాయత్నాలు, పన్నెండు దాడుల రూపంలో చంద్రబాబు పాలన సాగుతోందని దుయ్యబట్టారు వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ .. పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిపై హత్యాప్రయత్నమే లక్ష్యంగా ఆయన ఇంటిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించిన జగన్.. వయోవృద్ధురాలైన ఆయన తల్లిని భయభ్రాంతులకు గురిచేస్తూ టీడీపీకి చెందిన రౌడీలు చేసిన బీభత్సం, విధ్వంసం, ప్రజాస్వామ్యంపై చేసిన ఒక భయంకరమైన దాడిగా పేర్కొన్నారు..

చిత్తూరు జిల్లా పర్యటనకు కడప నుంచి బయలుదేరుతున్న సందర్భంగా జగన్ మీడియాతో మాట్లాడుతూ, ఆరుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన ప్రసన్నకుమార్‌రెడ్డిని అంతం చేయాలనే ఉద్దేశంతోనే టీడీపీ మూకలు, పోలీసుల సమక్షంలో ఈ దాడికి పాల్పడ్డారని స్పష్టంగా తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో ఒక రాజకీయ నాయకుడు లక్ష్యంగా ఇలాంటి దాడి చేయడాన్ని గతంలో ఎప్పుడూ ఎక్కడా చూసి ఉండం అన్నారు..

రెడ్‌బుక్ రాజ్యాంగంలో మునిగి తేలుతున్న చంద్రబాబు , ప్రతిచోటా తన పార్టీకి చెందిన రౌడీలతో ఇలాంటి దాడులు చేయిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు జగన్.. చిత్తూరు జిల్లాలో తీవ్రంగా నష్టపోయిన మామిడి రైతులను పరామర్శిస్తూ ప్రతిపక్షనేతగా ఇవాళ నా పర్యటన కార్యక్రమం ప్రజల దృష్టిలో పడకుండా ఉండాలనే ఉద్దేశంతో ఒక పథకం ప్రకారం వివాదాన్ని సృష్టించారు.. దాన్ని అడ్డం పెట్టుకుని ఈ భయంకరమైన దాడికి పాల్పడి.. దాని మీదే రాష్ట్రం అంతా మాట్లాడుకునేలా చేయాలని, ప్రజా సమస్యలేవీ బయటకు రాకూడదంటూ చేసిన కుట్ర ఇదని పేర్కొన్నారు.. చంద్రబాబు హింసాత్మక విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నాను. తమ దాడుల ద్వారా, కక్ష రాజకీయాల ద్వారా ప్రతిపక్షం గొంతు నొక్కలేరనే విషయాన్ని గుర్తించాలని హెచ్చరించారు జగన్

# ఇప్పుడేం సమాధానం చెప్తారు?.. బీజేపీ నేతలపై ఎమ్మెల్సీ కవిత ఫైర్



**మూవీ న్యూస్, 09 జూలై (కెరటం న్యూస్):** గుజరాత్‌లో ఘోర ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. వడోదర జిల్లాలోని మహిసాగర్ నది పై ఉన్న గంభీర్ వంతెన కుప్పకూలిపోయింది. దీంతో పలు వాహనాలు నదిలో పడిపోయాయి. ఈ ఘటనలో దాదాపు పదిమంది మృతిచెందారు. తాజాగా ఈ వంతెన కూలిన ఘటనపై బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు.

'డబుల్ ఇంజన్ సర్కార్ పాలన అని ఊదరగొట్టే బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ప్రజల ప్రాణాలకు గ్యారంటీ లేకుండా పోయింది. మొన్న గుజరాత్‌లో మోర్బీ వంతెన కూలి వందలాది ప్రజలు చనిపోయిన ఘటన మరువకముందే నేడు అదే గుజరాత్‌లోని గంభీర వంతెన కూలి పది మంది మృతి చెందడం బాధాకరం. బీజేపీయేతర రాష్ట్రాల్లో చిన్న సంఘటన జరిగినా రాద్ధాంతం చేసే కేంద్ర ప్రభుత్వం, గుజరాత్‌లో జరిగిన ఘటన పై ఏం సమాధానం చెప్తారు?' అని కవిత ప్రశ్నించారు.

అంతకుముందు ఈ ఘటనపై కేటీఆర్ సైతం స్పందించారు. ఈ ఘటనతో బీజేపీ డబుల్ ఇంజిన్ మోడల్ మరోసారి బట్టబయలు అయిందని కేటీఆర్ పేర్కొన్నారు. డబుల్ ఇంజిన్‌లు ఉన్న రాష్ట్రాల్లోనే వంతెనలు వరుసగా ఎందుకు కూలుతున్నాయి..? వీటిపై ఎన్‌డీఎస్ఏ లేదా ఇతర భద్రతా సంస్థలు విచారణ జరుపుతాయా..? ఇదేనా మీరు గొప్పలు చెప్పుకునే గుజరాత్ 'మోడల్'? ప్రజల ప్రాణాలు తీసే నిర్లక్ష్యంపై బీజేపీ సమాధానం చెప్పాలి..!' అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## మానవత్వం చాటుకున్న డిసిహెచ్ఎస్ కేశగాని

### గోపాలపురం వద్ద రోడ్డు ప్రమాదం
### క్షతగాత్రున్ని తన సొంత వాహనంలో ఆస్పత్రికి తరలించిన డాక్టర్ రాజశేఖర్ గౌడ్



**ఖమ్మం బ్యూరో, 09 జులై (కెరటం న్యూస్):** ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ కేశ గాని రాజశేఖర్ గౌడ్ మానవత్వాన్ని చాటుకున్నారు. బుధవారం ఓ ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో జరిగిన రోడ్డు ప్రమాదం లో గాయపడ్డ క్షతగాత్రున్ని అదే సమయంలో వెళుతున్న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ తన సొంత వాహనంలో స్థానిక జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించి దగ్గరుండి క్షతగాత్రునికి తగిన వైద్య చికిత్స అందేలా కృషి చేశారు. వివరాల్లోకెళ్తే ఎదులాపురం కు చెందిన పార్ట్ టైం లెక్చరర్ ముసుకు రాజు తన ద్విచక్ర వాహనంపై కలెక్టర్ కార్యాలయం వైపు వెళుతున్నారు. ఇదే సమయంలో ఒక గుర్తు తెలియని కారు ఆయన వాహనం కు అకస్మాత్తుగా గోపాలపురం సమీపంలో వెనుక ఢీకొంది. ఈ ప్రమాదంలో ముసుకు రాజు కింద కిందపడి , కొద్ది దూరం వాహనంతో పాటు తాను కూడా రోడ్డుపై కింద పడిపోయాడు. ఇదే సమయంలో తన కారులో ప్రయాణిస్తున్న



జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ ఇది గమనించి, క్షతగాత్రుని వెంటనే తన వాహనంలో తీసుకుని, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించి , దగ్గరుండి చికిత్స అందించారు. ప్రమాదంలో క్షతగాత్రుడికి తుంటి ఎముక విరగడంతో పాటు చేతులకు కాళ్లకు స్వల్ప గాయాలయ్యాయి. సమయానికి స్పందించి క్షతగాత్రున్ని తన సొంత వాహనంలో తీసుకెళ్లడం పట్ల డాక్టర్ రాజశేఖర్ గౌడ్ ను పలువురు అభినందించారు.

## ఐఎన్టియుసి ఆధ్వర్యంలో ఆటోల బంద్ విజయవంతం




**ఖమ్మం టౌన్, 09 జులై (కెరటం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జాతీయ కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగంగా ఐ ఎన్ టి యు సి ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆటోల బంద్ ను విజయవంతంగా నిర్వహించడం జరిగింది ఖమ్మం నగరంలోని పాతబస్టాండ్ ,కొత్త బస్టాండ్, ఇందిరానగర్,ఎన్ టి ఆర్ సర్కిల్, మయూరి సెంటర్, కాల్వోడ్డు కూడలిలలో ఆటో డ్రైవర్లు స్వచ్ఛందంగా బంద్ పాటించి నిరసన ప్రదర్శనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్ నగర అధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్ మాట్లాడుతూ... కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించినటువంటి కార్మిక చట్టాలు సవరించి నాలుగు కోడ్ లు గా మార్చి కార్మిక వ్యతిరేక యాజమాన్య అనుకూల విధానాలను అనుసరిస్తుందని రవాణా రంగ కార్మికులను రోడ్డున పడవేసే అనే క్రూరమైన చట్టాల చేసిందని అన్నారు తక్షణమే అటువంటి వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేసారు , రవాణరంగ కార్మికులకు సామాజిక భద్రతా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుక్కల రామకృష్ణ ఉపాధ్యక్షులు లోటస్ బాబా,జిల్లా కార్యదర్శి దేవా నగర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, రవి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ మెరుగు వెంకట్ నాయుడు ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజు, రమేష్, నాగేంద్ర బాబు కార్యదర్శి భీంరావు, నవీన్ ,ఉపేందర్, కాలేష్ తదితరులు పాల్గొన్నారు

## వన మహోత్సవంలో పాల్గొన్న నూకల రంగారావు



**కొత్తగూడెం, 09 జులై (కెరటం న్యూస్):** వన మహోత్సవం 2025 కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం, లక్ష్మీదేవిపల్లిలోని ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పోదెం వీరయ్య మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పోదెం వీరయ్యతో కలిసి పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవీ ప్రసన్న, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గడిపల్లి కవిత, పట్టణ కాంగ్రెస్ నాయకులు రాము నాయక్, కొమర్రాజు విజయ్, షేక్ చాంద్,బాలు, జల్లారపు నాగేశ్వరరావు, లింగ్యా నాయక్, అబ్దుల్లా, పాల్వంచ యూత్ కాంగ్రెస్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ సోమిశెట్టి భార్గవ్ సాయి, పాల్వంచ మండల కాంగ్రెస్ నాయకులు జమ్ముల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికులందరికీ అభినందనలు



**ఖమ్మం టౌన్, 09 జులై (కెరటం న్యూస్):** దేశవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక సమ్మెలో పాల్గొని ఆర్టీసీ ఖమ్మం రీజియన్ లో సమ్మెను జయప్రదం చేసిన ఆర్టీసీ ఉద్యోగ,కార్మిక సోదర సోదరీమణులందరికీ కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ (జేఏసీ) నాయకులు బత్తినేని హనుమంతరావు,పిట్టల సుధాకర్,పిల్లి రమేష్ లు ధన్యవాదాలు తెలిపారు. బుధవారం జరిగిన సమ్మెలో ఆర్టీసీ ఉద్యోగులు కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.కార్మిక ప్రగానికి నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్ లను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని,ప్రభుత్వ ప్రజా రవాణా వ్యవస్థ ఆర్టీసీలను పరిరక్షించాలని,కార్మిక హక్కులను కాపాడాలని ఎలక్ట్రికల్ బస్సుల విధానంలో మార్పులు చేసి ఆర్టీసీలే నిర్వహించుకునే విధంగా విధానాలు రూపొందించాలని పెంచిన పని భారాలను తగ్గించాలని కార్మికులు నినదించారు.

### ఆర్టీసీ ఉద్యోగి ఆర్ శ్రీనివాసరావు మృతికి ఎస్ డబ్ల్యూ ఎఫ్ సంతాపం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్** ఆర్టీసీ మధిర డిపోలో ఏడీసీ గా విధులు నిర్వహిస్తున్న ఆర్.శ్రీనివాసరావు(54) బుధవారం ఉదయం ఖమ్మం నుండి మధిర కు రైల్లో ప్రయాణిస్తూ మార్గమధ్యలో చింతకానిలో తీవ్రమైన గుండెపోటుతో తుది శ్వాస విడవటం దిగ్భ్రాంతికరం. ఆర్ శ్రీనివాసరావు అకాల మరణం పట్ల స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం రీజియన్ మరియు డిపో కమిటీల నాయకులు ప్రగాఢ సంతాపం తెలిపారు. శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. శ్రీనివాసరావు ఖమ్మం పెద్దతండలోని టెంపుల్ సిటీలో ఉంటున్నారు. గత సంవత్సరం మున్నేరు వరదల సమయంలో దివంగత ఆర్ఎస్ రావు స్వగృహం కూడా వరద నీటిలో మునిగింది. దివంగత శ్రీనివాసరావుకు భార్య, కుమారుడు ఉన్నారు.కుమారుడు అమెరికా నుండి రావాల్సి ఉన్నందున అంత్యక్రియలు శుక్రవారం నిర్వహించడానికి కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు.మంచి మనిషిగా,ఉద్యోగిగా అందరి అభిమానాన్ని పొందిన శ్రీనివాసరావు మరణం పట్ల విచారాన్ని వ్యక్తం చేస్తూ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి రీజనల్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు గుండు మాధవరావు, పిట్టల సుధాకర్, కోశాధికారి పగిళ్లపల్లి నరసింహారావు డిపో కమిటీ అధ్యక్ష కార్యదర్శులు గడ్డం వెంకటయ్య గుగ్గిళ్ల రోశయ్య లు ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

# హక్కులను హరించివేస్తున్న కేంద్రం

**కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న 'మోడీ సర్కార్'పై తిరగబడాలి**
**ప్రైవేటీకరణ ముప్పునుంచి ప్రభుత్వ సంస్థలను రక్షించుకుందాం**
**కార్మికులు, కర్షకులు, ఉద్యోగులపై ముప్పేటదాడికి పాల్పడుతున్న కేంద్రం**
**విపక్షాల జిల్లా నేతలు ఎస్ కె సాబీర్ పాషా, మచ్చ వెంకటేశ్వర్లు**
**కొత్తగూడెంలో భారీ ర్యాలీ.. విజయవంతమైన సార్వత్రిక సమ్మె**



**కొత్తగూడెం, 09 జులై (కెరటం న్యూస్):** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక, కర్షణ, ప్రజా హక్కులను కాలరాస్తూ పాలనా సాగిస్తోందని, కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలు, చట్టాలు అన్నివర్గాలకు గుదిబండగా మారుతున్నాయని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం, న్యూ డిమోక్రసీ జిల్లా నాయకులు గౌని నాగేశ్వరరావు అన్నారు. కేంద్రప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేఖ విధానాలు, కార్మికచట్టాల సవరణ, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కేంద్ర, రాష్ట్ర కార్మిక, ఉద్యోగ సంఘాలు, అసోసియేషన్లు, ఫెడరేషన్ల ఇచ్చిన పిలుపులో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటీ రంగ సంస్థల కార్మికులు, ఉద్యోగులు బుధవారం స్వచ్ఛందంగా సార్వత్రిక సమ్మెలో పాల్గొన్నారు. సమ్మె సందర్భంగా పట్టణంలోని ఓల్డ్ డిపో సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ అమరవీరుల స్తూపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం జరిగిన సభలో నాయకులు మాట్లాడారు. ఐదు దశాబ్దాల క్రితం పోరాటాలు, ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం యాజమాన్యాలకు, కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడులుగా మార్చివేసిందని, కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో కార్మికులు పనిగంటలు పరిమితి హక్కు, సంఘం ఏర్పాటు చేసుకునే హక్కు, కనీసవేతనాలు కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఎనిమిది గంటల పనివిధానాన్ని రద్దు చేసి శ్రమ దోపిడీకి కేంద్రం తెరలేపిందని విమర్శించారు. ఉపాధి హామీ పథకం ద్వారా 200 రోజులు పని కల్పించి, రూ.600కూలి చెల్లించాలని విపక్షాలు డిమాండ్ చేస్తుంటే కేంద్రం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తోందన్నారు. రైతాంగా వ్యతిరేఖ చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ కేంద్రంగా జరిగిన సుదీర్ఘ ఉద్యమం సందర్భంగా స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేస్తామని హామీ ఇచ్చిన కేంద్రం ఆ హామీలను అమలుచేయకుండా దేశ రైతాంగాన్ని మోసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతూ కార్మికులు, ఉద్యోగులకు ఉపాధి లేకుండా చేస్తోందని, ప్రజలకు చెందాల్సిన సహజ వనరులను పెట్టువాడిదారీ వర్గాలకు కట్టబెడుతోందని విమర్శించారు. కేంద్రం తీసుకువచ్చిన జోవో 21తో లక్షలాది మంది మోటారు కార్మికులు నష్టపోయే పరిస్థితులు నెలకొన్నాయని, ధరల భారంతో పేద, మధ్యతరగతి వర్గాలు సతమతమవుతుంటే కేంద్రానికి చీమకుట్టినట్లైనా లేదన్నారు. కేంద్రం తీరుకు నిరసనగా జరిగిన సమ్మె విజయవంతమైందని, ఈ సమ్మె కేంద్రానికి గుణపాఠం కానుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు నరాటి ప్రసాద్, చంద్ర నరేంద్రకుమార్, కంచర్ల జమలయ్య, వంగ వెంకట్, వాసిరెడ్డి మురళి, భూక్యా శ్రీనివాస్, రమణమూర్తి, సిపిఎం, సిఐటియు నాయకులు ఏజే రమేష్, మధు, భూక్యా రమేష్, లిక్కి బాలరాజు, న్యూ డిమోక్రసీ, మాస్ లైన్, ఇఫ్టూ, టియుసిఐ నాయకులు సంజీవ్, మల్లికార్జున్, సారంగపాణి, సురేందర్, యాకుబ్ శావలి, కెచ్చెల రంగయ్య, కందగట్ల సురేందర్, ఏఐటీయూసీ నాయకులు గౌనె మని, విజయలక్ష్మి, అమర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డుపై బైఠాయించిన సారధి నగర్ మున్నేరు ముంపు ప్రాంత ప్రజలు



**ఖమ్మం టౌన్, 09 జులై (కెరటం న్యూస్):** స్థానిక 48వ డివిజన్ లోని పద్మావతి నగర్,వెంకటేశ్వర నగర్, గణేష్ నగర్, సారథి నగర్ ప్రాంత ప్రజలు గత మున్నేరు ప్రవాహంతో సర్వసం కోల్పోయి రోడ్డున పడిన పరిస్థితి! వర్షాకాలం అంటేనే ఆ ప్రాంత ప్రజల గుండెల్లో భయభ్రాంతులను నెలకొంటున్న పరిస్థితుల్లో ఒకవైపు అసంపూర్తిగా ఉన్న మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణంతోనే సతమతమవుతున్న తరుణంలో ప్రభుత్వ అనాలోచిత గోళ్ళ పాడు ఛానల్ ఆధునికరణతో ప్రభుత్వ ఆసుపత్రి, నుంచి మామిళ్ళగూడెం ప్రాంతాల మీదుగా వచ్చే మురుగునీరును క్రింది భాగానికి కాకుండా పై ఎత్తు ఎఫ్ సీ ఐ గోడౌన్ వైపు మళ్లించే దిశగా చేస్తున్న కాలువ నిర్మాణ పనుల వలన మున్నేరు వరద తోనే అతలాకుతలమైతున్న మా జీవన పోరాటానికి ఈ గోళ్లపాడు ఛానల్ నిర్మాణంతో మా ఇల్లు పూర్తిస్థాయిలో మునిగిపోయే ప్రమాదం ఉందని ఆ ప్రాంత ప్రజలు ముకుమ్మడిగా డివిజన్ మాజీ కార్పొరేటర్ తోట రామారావు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక బై పాస్ రోడ్ పై వందలాది మంది నిర్వాసితులు కుటుంబ సమేతంగా మహిళలు, పిల్లలతో రోడ్డుపై నిరసన తెలియజేస్తూ ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ తోట రామారావు మాట్లాడుతూ సమస్యపై తక్షణమే అధికారులు ఈ ప్రాంతంలో పర్యటించి పునరాలోచన చేసి ప్రజలకు న్యాయం చెయ్యాలని న్యాయం చేయకపోతే వేరాదిమందితో భవిష్యత్తులో రోడ్డుపై బైఠాయించి నిరాహార దీక్షలు చేస్తామని ఈ సందర్భంగా అధికారులను హెచ్చరించినారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఎక్స్ కౌన్సిల్ సభ్యులు వంగాల వెంకట్ డివిజన్ అధ్యక్షుడు చేతి కృష్ణ, కిషన్ నాయక్,బాబా, కునుపూరి మహేష్, మధు, మోటే కుమార్, తోకల ప్రభాకర్,ఆకుల సత్యం, నిమ్మల నవీన్, బ్యాటరీ గౌస్, ఎలక్ట్రీషియన్ గౌస్, చేతి శ్రీను, ఉపేందర్, ప్రభాకర్, సాగర్ అయ్యగారు విజయ్, రామకృష్ణ, వెంకటేష్, గురుస్వామి, వీర స్వామి, మేరీ శారద, వేలాది మంది నిర్వాసితులు పాల్గొన్నారు.



# గొప్ప లక్ష్యం కోసం తారలంతా ఒక్కటై..!



స్పోర్ట్స్ న్యూస్,09 జూలై (కెరటం న్యూస్):లార్డ్స్ వేదికగా ఇంగ్లాండ్‌తో మూడో టెస్టు మ్యాచ్ ఆడేందుకు టీమ్‌ఇండియా సిద్ధమైంది. ఇప్పటికే అక్కడికి చేరుకున్న భారత ఆటగాళ్లు ప్రాక్టీస్ కూడా మొదలెట్టేశారు. ఈ క్రమంలో క్రికెట్ దిగ్గజాలతో కలిసి ఓ ఫొటోషూట్‌లో పాల్గొన్నారు. ఆ ఫొటోను బీసీసీఐ తన సోషల్ మీడియాలో షేర్ చేసింది. భారత మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ 'యూ వుయ్‌కెన్' ఛారిటీ కోసం వీళ్లంతా ఒక్క చోటుకు చేరారు. ఇందులో సచిన్ తెందూల్కర్, కెవిన్ పీటర్సన్, అజిత్ అగార్కర్, బ్రియాన్ లారా తదితరులు హాజరయ్యారు.

**కోహ్లీ ఆసక్తికర వ్యాఖ్యలు..**

యువరాజ్ ఛారిటీ నిధుల కోసం నిర్వహించిన చర్చా కార్యక్రమంలో విరాట్ కోహ్లీ, రవిశాస్త్రి, డారెన్ గాఫ్, క్రిస్ గేల్ పాల్గొన్నారు. టెస్టు క్రికెట్ నుంచి రిటైర్‌మెంట్ అయ్యాక తొలిసారి క్రికెట్ స్టార్లతో కలిసి విరాట్ పాల్గొనడం ఇదే తొలిసారి. ఈసందర్భంగా కోహ్లీ తన టెస్టు కెరీర్‌ను ముగించాల్సిన సమయం వచ్చిందని చెప్పేందుకు 'గడ్డం' రంగును ఉదహరిస్తూ చేసిన వ్యాఖ్యలు ఆకట్టుకున్నాయి. "నేను రెండు రోజుల కిందట నా గడ్డానికి రంగు వేసుకున్నా. ప్రతి నాలుగు రోజులకొకసారి మన గడ్డం రంగు మార్చుకోవాలా? వద్దా? అనేది తెలుస్తుంది" అని తన కెరీర్ గురించి ఓ అవగాహన ఉందని కోహ్లీ చెప్పకనే చెప్పాడు.

**కోహ్లీతో అనుబంధంపై రవిశాస్త్రి**

"నిజాయతీగా చెప్పాలంటే నేను ఒకవేళ కోహ్లీతో కలిసి పనిచేయకపోతే టెస్టు క్రికెట్‌లో ఏం జరిగిందో అది సాధ్యమయ్యేది కాదు. మా ఇద్దరి మధ్య ప్రతి విషయంపై స్పష్టత ఉండేది. ప్రతి ఒక్క క్రికెటర్ తన కెరీర్‌లో ఎదగాలని అనుకోవడం సహజమే. అతడు ఇచ్చినట్లుగా ఎవరూ నాకు మద్దతు ఇవ్వలేదు. ప్రెస్ కాన్ఫరెన్స్‌ల్లో బుల్లెట్ల లాంటి ప్రశ్నలకు సమాధానం ఇచ్చాడు. నా క్రికెట్ ప్రయాణంలో భాగమైనందుకు ఎప్పుడూ అతడికి రుణపడి ఉంటా" అని మాజీ కోచ్ రవిశాస్త్రి వ్యాఖ్యానించాడు.

# నిప్పులు చెరిగిన ఆసీస్ పేసర్..

## దెబ్బకు రెండుగా చీలిన వికెట్



స్పోర్ట్స్ న్యూస్,09 జూలై (కెరటం న్యూస్): ఇంగ్లండ్‌లో జరుగుతున్న టీ20 బ్లాస్‌లో ఆస్ట్రేలియా యువ ఫాస్ట్ బౌలర్ రిలే మెరిడిత్ చెలరేగిపోయాడు. నిప్పులు చెరిగే బౌలింగ్‌తో ప్రత్యర్థి బ్యాటర్లను భయభ్రాంతులకు గురి చేశాడు. ఈ టోర్నీలో సోమర్‌సెట్‌కు ఆడుతున్న మెరిడిత్.. జులై 8 న ఎసెక్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అరివీర భయంకరంగా బౌలింగ్ చేశాడు.

ఇన్నింగ్స్ మూడో ఓవర్ నాలుగో బంతికి ఎసెక్స్ ఓపెనర్ కైల్ పెప్పర్‌ను క్లీన్ బౌల్డ్ చేయగా.. వికెట్ మధ్యలో రెండు ముక్కలుగా చీలింది. ఇది చూసి మెడిరిత్ చాలా ఆనందపడ్డాడు. సహజంగానే ఏ ఫాస్ట్ బౌలర్‌కు అయినా ఇది గర్వించదగ్గ సందర్భం. మెరిడిత్ కూడా దీన్ని ఎంజాయ్ చేశాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్‌మీడియాలో వైరలవుతుంది.

కాగా, ఈ మ్యాచ్‌లో మెరిడిత్ జట్టు సోమర్‌సెట్ ఎసెక్స్‌పై 95 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన సోమర్‌సెట్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 225 పరుగులు చేసింది. టామ్ కోహ్లెర్ కాడ్‌మోర్ సుడిగాలి ఇన్నింగ్స్‌తో (39 బంతుల్లో 90బీ 8 ఫోర్లు, 7 సిక్సర్లు) బీభత్సం సృష్టించాడు. మిగతా ఆటగాళ్లు నామమాత్రపు ప్రదర్శన చేశారు.

అనంతరం భారీ లక్ష్య ఛేదనకు దిగిన ఎసెక్స్.. సోమర్‌సెట్ ఫాస్ట్ బౌలర్లు మ్యాట్ హెన్రీ (4-0-21-4), రిలీ మెరిడిత్ (2-0-22-2), క్రెయిగ్ ఓవర్టన్ (3.1-0-32-2) ధాటికి 14.1 ఓవర్లలో 130 పరుగులకే కుప్పకూలింది. ఎసెక్స్ ఇన్నింగ్స్‌లో నోవా థైన్ (38) టాప్ స్కోరర్‌గా నిలిచాడు.

# '666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్' నుంచి శివన్న ఫస్ట్ లుక్ రిలీజ్



మూవీ న్యూస్, 09 జూలై (కెరటం న్యూస్): సప్త సాగరాలు దాటి సినిమా దర్శకుడు హేమంత్ రావు కొత్త సినిమాను ప్రారంభించాడు. కన్నడ చక్రవర్తి శివరాజ్‌కుమార్‌తో ఒక సినిమాను తెరకెక్కిస్తున్నాడు. 666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్ అనే టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రంలో పుష్ప చిత్రంలో అలరించిన నటుడు డాలీ ధనుంజయ కీలక పాత్రల్లో నటిస్తుండగా.. జె.ఫిల్మ్స్ పతాకంపై వైశాక్ గౌడ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇటీవలే పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి శివరాజ్ కుమార్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ లుక్‌లో శివన్న గన్ పట్టుకుని గుఢచారి లుక్‌లో కనిపిస్తున్నాడు.


సప్త సాగరాలు దాటి లాంటి డిఫరెంట్ జానర్‌లు తర్వాత హేమంత్ రావు యాక్షన్ సినిమా చేయనుండడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి.

# వివాదాల్లో నయనతార డాక్యుమెంటరీ



మూవీ న్యూస్, 09 జూలై (కెరటం న్యూస్): అగ్ర నటి నయనతార డాక్యుమెంటరీ 'నయనతార: బియాండ్ ది ఫెయిరీటేల్'కి విడుదలైన నాటినుంచి అడుగడుగునా అవాంతరాలే. విఘ్నేశ్ శివన్ దర్శకత్వంలో ధనుష్ నిర్మించిన 'నానుమ్ రౌడీ దాన్' చిత్రంలోని నయనతార సన్నివేశాలను ఈ డాక్యుమెంటరీలో భాగం చేయడంతో కొన్ని నెలల క్రితం నిర్మాత ధనుష్ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఆ వేడి ఇప్పుడిప్పుడే చల్లారుతున్న తరుణంలో మళ్లీ అగ్గి రాజేస్తూ.. 'చంద్రముఖి' సినిమా కాపీరైట్స్ పొందిన ఏబీ ఇంటర్నేషనల్ సంస్థ ఈ డాక్యుమెంటరీపై మద్రాసు కోర్టును ఆశ్రయించింది. డాక్యుమెంటరీలో 'చంద్రముఖి' సినిమాలోని కొన్ని సన్నివేశాలను ఉపయోగించారని, అందుకు పరిహారంగా 5కోట్ల రూపాయలు చెల్లించాలని ఏబీ ఇంటర్నేషనల్ సంస్థ మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిని సోమవారం విచారించిన కోర్టు.. డాక్యుమెంటరీ నిర్మాణ సంస్థ డార్క్ స్టూడియోకీ, అలాగే నెట్‌ఫ్లిక్స్‌కీ రెండు వారాల్లో వివరణ ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేసింది.

# కొత్త చిత్రాన్ని ప్రకటించిన స్టార్ బాయ్




మూవీ న్యూస్, 09 జూలై (కెరటం న్యూస్): టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని వరుస సినిమాలతో అలరిస్తున్నారు యంగ్ హీరో సిద్ధూ జొన్నలగడ్డ . తాజాగా ఆయన మరో కొత్త సినిమాను ప్రకటించారు. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణసంస్థ ఓ ఆసక్తికర పోస్టర్‌ను పంచుకుంది. 'బదాస్' పేరుతో ఇది రానున్నట్లు తెలిపింది.

రవికాంత్ దర్శకత్వంలో రానున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది 'బదాస్' విడుదల కానుంది. "మీరు ఇప్పటివరకూ హీరోలను, విలన్‌లను చూసి ఉంటారు. కానీ, ఇప్పుడు వారికి మించి చూస్తారు. ఈసారి కనికరం లేకుండా ఫైర్ సెట్ చేస్తాడు" అని నిర్మాణ సంస్థ ప్రకటించింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడించనున్నారు.

మంచి హిట్ కోసం ఎదురుచూస్తున్నారు సిద్ధూ జొన్నలగడ్డ. ఇటీవల 'జాక్' సినిమాతో ప్రేక్షకులను పలకరించారు. అయితే ఆ చిత్రం ఆశించిన స్థాయిలో విజయం సాధించలేదు. ప్రస్తుతం ఆయన 'తెలుసు కదా'లో నటిస్తున్నారు. రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి కథానాయికలు. నీరజ కోన దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం అక్టోబర్ 17న ప్రేక్షకుల ముందుకురానుంది.